సాయి ప్రసాదం – Vol. 2



# శ్రీ సాయి పాదుకా పూజా స్మరణ

## శ్రావణ పున్నమి ప్రత్యేక సంచిక

Wonder Gods | Dhuni-Dhwani

# సమర్పణ

ఓం సాయి రామ్ 🙏

శ్రావణ పున్నమి మాకు ఒక పర్వదినం మాత్రమే కాదు.

గురుపాదాల సన్నిధిలో మనసును సమర్పించుకునే పవిత్రమైన రోజు.

శిరిడీలో పదకొండు సంవత్సరాల పాటు నిర్వహించిన

శ్రీ సాయి పాదుకా పూజా సేవా స్మృతులకు, ఆ సేవలో నిండిన భక్తికి, సాయి నామస్మరణలో కలిసిన ప్రతి హృదయానికి ఈ చిన్న "సాయి ప్రసాదం" ప్రేమతో సమర్పిస్తున్నాము.

గురువును పూజించడం అంటే ఆయన పాదాలను మాత్రమే పూజించడం కాదు —

ఆయన నడిచిన మార్గంలో మన జీవితాన్ని నడిపించడం.

ఈ పుస్తకం చదివే ప్రతి ఇంటిలో సాయి నామం వినిపించాలి...

ప్రతి మనసులో శ్రద్ధా–సబూరి వెలగాలి... ప్రతి అడుగూ గురుపాద సేవగా మారాలి...

సాయి పాదుకలే మా శరణం.

— Wonder Gods | Dhuni-Dhwani

# శిరిడీ గురుస్థాన్ పాదుకలు- ఒక పవిత్ర నేపథ్యం



**గురుపాదుకలను తలపై ధరించడం అంటే – గురువు చూపిన మార్గానికి మన జీవితంలో అత్యున్నత స్థానం ఇవ్వడం.**

**పాదుకలు మనకు ఒక మౌనబోధ చేస్తాయి:**

**శ్రద్ధతో నడువు...**
**సబూరితో వేచి ఉండు...**
**సేవతో జీవించు...**
**గురునామాన్ని హృదయంలో నిలుపుకో...**

- గురుపాద సేవ భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో శరణాగతి, వినయం, గురుమార్గానుసరణకు ప్రతీక.
- శిరిడీలోని గురుస్థాన్ పాదుకలు ఈ భావానికి ఒక పవిత్రమైన స్మారకంగా నిలిచాయి.
- 1912లో బొంబాయి నుంచి వచ్చిన కొందరు సాయి భక్తులకు, బాబా తొలినాళ్లలో పవిత్ర వేపచెట్టు క్రింద నివసించిన స్మృతిని శాశ్వతంగా నిలిపే ఒక గుర్తు ఏర్పాటు చేయాలనే సంకల్పం కలిగింది.
- స్థానిక భక్తులు జి. కె. దీక్షిత్, సగుణ్ మేరు నాయక్ సహకారంతో ఆ ఆలోచన రూపుదిద్దుకుంది. డా. రామరావు కోఠారే పాదుకలను తయారు చేయించేందుకు ముందుకొచ్చారు. ఉపాసనీ బాబా వాటి రూపకల్పనకు కొన్ని పవిత్ర చిహ్నాలు, శ్లోకాల సూచనలు చేశారు.
- 1912 శ్రావణ పూర్ణిమ నాడు, పాదుకలను ఖండోబా మందిరం నుంచి భక్తిశ్రద్ధలతో శోభాయాత్రగా తీసుకువచ్చారు. జి. కె. దీక్షిత్ వాటిని తన తలపై ధరించి తీసుకువచ్చారు. అనంతరం గురుస్థాన్‌లో పవిత్ర వేపచెట్టు సమీపంలో ప్రతిష్ఠించారు.

గురు పద సేవే — హరి పద సేవ
హరి పద సేవే — ఆనందం

# శ్రావణ పున్నమి పిలిచే షిరిడీకి...

**1912 శ్రావణ పూర్ణిమ నాడు ఖండోబా మందిరం నుంచి సాగిన ఆ పవిత్ర పాదుకా యాత్రకు ఎన్నో సంవత్సరాల తరువాత, 2006 శ్రావణ పున్నమి మమ్మల్ని కూడా అదే శిరిడీ నేలపై ఒక ప్రత్యేకమైన గురుపాద సేవకు తీసుకువచ్చింది.**

## 9 ఆగస్టు 2006



శిరిడీలోని లెండీబాగ్‌లో, శ్రీ శిరిడీ సాయి సంస్థాన్ సహకారంతో, వేపచెట్టు బెరడుతో తయారు చేసిన 108 జతల పాదుకలకు శ్రీ సాయి సద్గురు పాదుకా పూజ నిర్వహించబడింది.

మొదట చిన్న భక్తి కార్యక్రమంగా ప్రారంభమైన ఆ సేవ, కాలక్రమంలో మా జీవితంలో ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రయాణంగా మారింది.

## అన్నదానం



మా కార్యక్రమం పూజతోనే ప్రారంభమయ్యేది కాదు. పూజకు ఒక రోజు ముందు అన్నదానం నిర్వహించడం సేవలో ఒక ముఖ్యమైన భాగం.

## వృద్ధాశ్రమ సేవ

శిరిడీలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించి, అక్కడి పెద్దలతో కలిసి గడపడం, వారికి భోజనం వడ్డించడం, వారితో కలిసి భజనలు పాడటం ఎంతో హృదయస్పర్శి అనుభవం.
**మేము వారికి సేవ చేయడానికి వెళ్లేవాళ్లం. కానీ తిరిగి వచ్చేటప్పుడు వారి ప్రేమను, ఆప్యాయతను, ఆశీర్వాదాలను తీసుకుని వచ్చేవాళ్లం.**
కాలం గడిచేకొద్దీ వారు మమ్మల్ని పేరుపేరునా గుర్తుపట్టి, ప్రేమగా పిలిచేవారు. కలిసి భజనలు పాడేటప్పుడు వారి ముఖాల్లో కనిపించే ఆనందం ఇప్పటికీ మధురమైన జ్ఞాపకం

## సేవ చేయడానికి వెళ్లిన చోటే
## సాయి ప్రేమను పొందాము.

# శ్రావణ పున్నమి నాడు – పల్లకి యాత్ర




శ్రావణ పూర్ణిమ ఉదయం ఖండోబా మందిరం వద్ద భక్తుల
సమాగమంతో కార్యక్రమం ప్రారంభమయ్యేది.
పూలతో పల్లకిని అలంకరించి, పాదుకలను భక్తిశ్రద్ధలతో సిద్ధం
చేసేవాళ్లం.
భజనలు పాడుతూ, ఆనందంగా నృత్యం చేస్తూ,
"సాయి రామ్... సాయి రామ్..."
అనే నామస్మరణ మధ్య పల్లకి పూజా వేదిక వైపు కదిలేది.
ఆ ఊరేగింపులో ఎవరు ముందున్నారు, ఎవరు వెనుక ఉన్నారు
అన్న భావం ఉండేది కాదు.
**అందరి హృదయంలో ఒకే నామం.**
**అందరి అడుగుల్లో ఒకే ఆనందం.**

**ఖండోబా మందిరం నుంచి ప్రారంభమైన ప్రతి అడుగు**
**– గురుపాద సేవలో ఒక ఆనందయాత్ర.**

# పాదుకా సేవ – భక్తి, సేవ, యాత్ర











# పాదుకా పూజ – శరణాగతి యాత్ర





పూజా వేదిక వద్ద వేదమంత్రాల మధ్య పాదుకలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజించేవాళ్లం. పూజ అనంతరం వేప పాదుకలను భక్తులు తలపై ధరించి, గురుస్థాన్, ద్వారకామాయి, సమాధి మందిర దర్శనానికి వెళ్లడం ఆ రోజు సేవకు పవిత్రమైన పరిపూర్ణత.

**తలపై గురుపాదుకలు...**
**హృదయంలో సాయి నామం...**
**కళ్లలో కృతజ్ఞత...**

ఆ అనుభూతిని మాటల్లో పూర్తిగా చెప్పడం కష్టం. 2006లో శిరిడీలో ప్రారంభమైన ఈ చిన్న పాదుకా సేవ తరువాత పీఠాపురం, నరసింహవాడి, బరోడా, ముంబై, పుణే, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు విస్తరించి, భక్తులతో కలిసి కొనసాగింది. ప్రదేశాలు మారాయి. భక్తులు మారారు. కానీ భావం మాత్రం మారలేదు:

**గురు పద సేవే – హరి పద సేవ.**

**శ్రావణ పున్నమి పిలిచే షిరిడీకి...**
**ఏటేట మా హృదయం చేరే...**
**సాయి పాదుకల సేవలో మమ్ము**
**పదకొండు వసంతాలు నడిపే...**
**సాయి పాదుకలే మా శరణం.**

# సాయి పాదుకలు మనకు చెప్పే ఐదు బోధనలు



1

## శరణాగతి

అహంకారాన్ని గురుపాదాల వద్ద వదలడం.

2

## శ్రద్ధా

గురువు చూపిన మార్గంపై విశ్వాసం.

3

## సబూరి

ఫలితానికి తొందరపడకుండా, సమయాన్ని విశ్వనించడం.

4

## సేవ

ప్రతి పనినీ సాయి సేవగా భావించడం.

5

## నామస్మరణ

ప్రతి అడుగులో సాయి నామాన్ని నిలుపుకోవడం.

**గురుపాదాలను పూజించడం అంటే – గురువు నడిచిన మార్గంలో నడవడం.**

# ఇంట్లో సరళమైన సాయి పాదుకా పూజ

సాయి పాదుకా పూజను ఇంట్లో కూడా చాలా సరళంగా, భక్తితో నిర్వహించవచ్చు.
ఇది కఠినమైన ఆచార విధానం కాదు; భావమే ప్రధానము.



## 1. పూజా స్థలాన్ని సిద్ధం చేయండి

శుభ్రమైన ప్రదేశంలో సాయిబాబా చిత్రం లేదా విగ్రహం ముందు పాదుకలను ఉంచండి.
పాదుకలు లేకపోతే, బాబా పాదాల చిత్రాన్ని కూడా భక్తితో పూజించవచ్చు.

## 2. దీపం వెలిగించండి

ఒక చిన్న దీపం వెలిగించి, మనసును ప్రశాంతంగా చేసుకోండి.
'ఓం సాయి రామ్' అని కొన్ని సార్లు నామస్మరణ చేయండి.

## 3. పాదుకలకు పుష్పాలు సమర్పించండి

పాదుకలకు పుష్పాలు లేదా అక్షతలు సమర్పించండి.
సాధ్యమైతే స్వచ్ఛమైన నీటతో లేదా పుష్పజలంతో మృదువుగా శుద్ధి చేయవచ్చు.

## 4. సాయి నామస్మరణ

కుటుంబ సభ్యులతో కలిసి:

- ఓం సాయి రామ్
- శ్రీ సాయినాధాయ నమః

అని భక్తితో జపించండి.
సాయి అష్టోత్తరం లేదా మీకు తెలిసిన సాయి నామాలను కూడా చదవవచ్చు.

## 5. ఒక సాయి భజన పాడండి

పాదుకా పూజ అనంతరం ఒక భజన పాడటం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది.
ఈ Sai Prasadam – Vol. 2లో ఇచ్చిన భజనలలో ఏవైనా పాడవచ్చు:

- గురు గోవిందం
- సాయి నీవే మా ఆధారం
- రేయంపగలు నీ నామం
- పసిబాల నేనయ్యా – పాలించు సాయి

## 6. మౌన ప్రార్థన

కొద్దిసేపు మౌనంగా కూర్చొని బాబా పాదాలను మనసులో ధ్యానించండి.
మన బాధలు మాత్రమే కాకుండా,
మన కృతజ్ఞతను కూడా గురుపాదాల వద్ద సమర్పించుకుందాం.

## 7. ప్రసాదం పంచుకోండి

చిన్న పండు, పాలు, మిఠాయి లేదా ఇంట్లో సిద్ధం చేసిన సాత్విక ఆహారాన్ని సమర్పించి, కుటుంబ సభ్యులతో ప్రసాదంగా పంచుకోండి.

**పూజలో గుర్తుంచుకోవాల్సినది**

ఆడంబరం అవసరం లేదు.
ఎక్కువ సామగ్రి అవసరం లేదు.
[illegible]హృదయం చాలు.

**గురు పద సేవే — హరి పద సేవ**

**సాయి పాదుకలే మా శరణం.**

# గురు గోవిందం



శ్రావణ పున్నమి ప్రత్యేక సాయి పాదుకా భజన

# గురు గోవిందం

## శ్రావణ పున్నమి ప్రత్యేక సాయి పాదుకా భజన

**గురు గోవిందం... గురు గోవిందం... గురు గోవిందం... గోపాలం...**
**జనుల గళమున గురు గోవిందం..గంగ ఝురులై మరి పారే...**

**[Verse 1]**
**శిరము శిరముపై గురు పాదుకలు - శిరిడీ వీధులలో కదిలొచ్చే**
**శ్రీ సాయి పున్నమి కళలై నిలిచి -గురు గోవిందుడు వెలిసొచ్చే...**
**||గురు గోవిందం... ||**

**[Verse 2]**
**శ్రావణ పున్నమి పిలిచే షిరిడీకి - ఏటేట మా హృదయం చేరే**
**సాయి పాదుకల సేవలో మమ్ము - పదకొండు వసంతాలు నడిపే...**
**||గురు గోవిందం... ||**

**[Verse 3]**
**గురు పద సేవే — హరి పద సేవ- హరి పద సేవే — ఆనందం**
**ప్రతి అడుగులో పరమానందుడు - పరమహంసుడై నర్తించే...**

**[Outro]**
**గురు గోవిందం... గురు గోవిందం... సాయి గోవిందం... గోపాలం...**
**గురు గోవిందం... గురు గోవిందం... సాయి పాదుకలే మా శరణం...,**

# సాయి నీవే మా ఆధారం

భయమెందుకే మనసా - భజియింప రావా
దరి రావా బాబా దారి చూపించవా -సాయి రామ్... సాయి రామ్...
దరి రావా బాబా సాయి రామ్... సాయి రామ్... దారి చూపించవా

ఒంటరి దారిలో తోడై రావా - అడుగడుగునా నన్ను నడిపించ రావా
తడబడే నా అడుగులలో- నీ నమ్మకమే నిలిపించవా
దరి రావా బాబా దారి చూపించవా
సాయి రామ్... సాయి రామ్... దరి రావా బాబా
సాయి రామ్... సాయి రామ్... దారి చూపించవా ...

నీ చూపులే నా దారి -నీ నామమే నా మార్గం
నీ కరుణయే నా ధైర్యం కాపాడ రావయ్యా
సాయి రామ్... సాయి రామ్... దరి రావా బాబా
సాయి రామ్... సాయి రామ్... దారి చూపించవా...
దయామయా... ద్వారకనాథా... కాపాడ రావయ్యా...

# రేయింపగలు నీ నామం...

సాయిరాం... సాయిరాం... సాయిరాం...

**రేయింపగలు. నీ నామం - పరమాత్మా... నీ పద ధ్యానం**
**శ్వాసే ధ్యాసై పలికే నామం సాయిరాం...**
**సాయిరాం...సాయిరాం... సాయిరాం... సాయిరాం...**
**సాయిరాం...**

**సోహం..సోహం. దాసోహం- సోహం జపమే..సోపానం**
**ఇహమే పరమై పలికే నామం**
**సాయిరాం... సాయిరాం... సాయిరాం...సాయిరాం...**
**సాయిరాం... సాయిరాం... సాయిరాం... సాయిరాం...**
**సాయిరాం...**

**రాగం నీవై... భావం నీవై -జీవం నీవై... జీవిక నీవై**
**పరవశమంది- పలికే పలుకే-**
**సాయిరాం... సాయిరాం... సాయిరాం... సాయిరాం...**
**సాయిరాం... సాయిరాం... సాయిరాం... సాయిరాం...**
**సాయిరాం..**

**.**

**చిన్మయ రూపం... చిరు మందహాసం -**
**శిరిడీ వాసం... శివకైలాసం**
**పరవశమంది పలికే పాటే సాయిరాం...**
**సాయిరాం... సాయిరాం... సాయిరాం... సాయిరాం...**
**సాయిరాం... సాయిరాం... సాయిరాం... సాయిరాం...**

# పసిబాల నేనయ్యా – పాలించు సాయి

పసిబాల నేనయ్యా - పాలించు సాయి
పాదములు అందగా - పాకితిని సాయి

||పసిబాల నేనయ్యా పాలించు సాయి||

బంధాల భవములో - బందిని నేను
భగవంతా నిను చేర- బలమీయవయ్యా

||పసిబాల నేనయ్యా పాలించు సాయి||

నిలిచేది ఏముంది - ఈ మాయ జగతిలో
నాకంటూ నీవే - తుదిదాకా చాలు

||పసిబాల నేనయ్యా పాలించు సాయి||


గుండె గుడిలోని - దైవము నీవే
దర్శనమిచ్చి నన్ను - దరి చేరవయ్యా

||పసిబాల నేనయ్యా పాలించు సాయి||

## సాయి ప్రసాదం – Vol. 2

### శ్రీ సాయి పాదుకా పూజా స్మరణ

# సాయి పాదుకలే మా శరణం



గురు కృఫా కటాక్షమే గతి.
పాదసేవే పరమ మతి.
సాయి నామమే జీవన శృతి.
సాయి భక్తులే మా కుటుంబం.

ఈ పాదుకా సేవా స్మరణ మీ ఇంట
ఆనందం, ఆరోగ్యం, శాంతి, సాయి కృప
నింపాలని బాబా చరణాల్లో
మనసారా ప్రార్థిస్తున్నాం.

**ఓం శ్రీ సాయినాథాయ నమః**
**ఓం సాయి రామ్**

**DhuniDhwani – From Fire to Faith**

**సంప్రదించండి: 903 207 11 00**

**సద్గురు సాయినాథ మహారాజ్ కి జై!**